జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 12 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 84 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

# చెరువులకు బతుకునిచ్చెనమ్మా



హైదరాబాద్: తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ కేవలం వేడుక మాత్రమే కాదని, దీని వెనుక అద్భుతమైన సైన్స్ ఉందని 'జర్నల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్' అధ్యయనం స్పష్టం చేసింది. వర్షాకాలం ముగిసిన తర్వాత చెరువుల్లో నిమజ్జనం చేసే రకరకాల పూలతో కూడిన గుత్తులు బురద, బ్యాక్టీరియాతో నిండిన నీటిని శుద్ధి చేస్తాయని, పర్యావరణం మెరుగు పడుతుందని పరిశోధకులు నిరూపించారు. తంగేడు, గునుగు, సీతజడ, రుద్రాక్ష పూలను పేర్చి బతుకమ్మను తీర్చిదిద్దుతారనే సంగతి తెలిసిందే.

**నీటి ద్వారా వచ్చే వ్యాధుల నివారణ**

బతుకమ్మ పూలపై కె.సుధీర్‌కుమార్, ఎన్.రవీంద్ర, ఎస్.సీతారామస్వామిల పరిశోధన 'ట్రెడిషనల్ అండ్ మెడిసినల్ సీక్రెట్స్ ఆఫ్ బతుకమ్మ: ది ఫ్లోరల్ ఫెస్టివల్ ఆఫ్ తెలంగాణ' పేరిట ఆ పత్రికలో ప్రచురితమయ్యింది. బతుకమ్మ కేవలం ఒక సాంస్కృతిక లేదా ఆధ్యాత్మిక ఆచారం మాత్రమే కాకుండా, ప్రజా ఆరోగ్య పరిరక్షణకు ఉపకరించే ఒక పర్యావరణ హిత చర్య అని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. వర్షాకాలం ముగిసే సమయానికి నీటి కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో నిమజ్జనం చేసే పూలు సహజ ఫైటోకెమికల్స్‌ను విడుదల చేసి, హానికారక బ్యాక్టీరియాను తగ్గించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాపాడుతాయని పేర్కొంది.

తంగేడు: తంగేడు పూలు (కాసియా అరిక్యులేట) ఆయుర్వేదంలో ఓ ఔషధం. ఈ పూలు నీటిలోని కాలుష్యాన్ని తగ్గించి, పీహెచ్ (నీటిలోని హైడ్రోజెన్ అయాన్ల సాంద్రతను దీంతో లెక్కిస్తారు)ను సమతూకం చేస్తాయి. నీటిలో ఉండే టానిన్స్, ఫ్లవనాయిడ్స్.. టైఫాయిడ్ కారక బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. ఇది రక్తశుద్ధి, మధుమేహ నివారణ వంటి అంతర్గత ఔషధ గుణాలు కలిగి ఉండటంతో పాటు, నిమజ్జన నీటిలో సహజ బయోమాస్‌గా పనిచేస్తుంది.

గునుగు: గునుగు పూలు (సెలోసియా) అగ్ని ఎరుపు లేదా వెండి రంగులో ఉంటాయి. తీవ్రమైన వాపును తగ్గించే గుణం దీనికి ఉంది. విరేచనాలు, కడుపునొప్పి నివారణకు ఉపయోగిస్తారు. గుమ్మడి, వాము పూలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

బంతి, చామంతి: ఇవి సహజ క్రిమిసంహారక, సూక్ష్మజీవ నాశక గుణాలు కలిగి ఉంటాయి. యాంటీసెప్టిక్‌గా ఉపయోగ పడటంతో గాయాలు మానతాయి. చామంతి శరీరంలో వేడిని తగ్గించి చలువ చేసే గుణం కలిగి ఉంటుంది, శరీరంలో వాపును నియంత్రిస్తుంది. ఇక గుమ్మడి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడానికి, శ్వాసకోశ సమస్యలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది.

# అక్రమ నిర్మాణాలకు బాధ్యులెవరు? అధికారులా.. బిల్డర్లా.. ప్రభుత్వమా



మాదాపూర్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు.. టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల అనుమానాలు

# ఆశా వర్కర్ల హక్కుల కోసం గొంతెత్తితే అరెస్టులా?



కొడంగల్‌లో నాయకుల అరెస్టుపై పరిగి బీఆర్ఎస్ నేతల ఖండన.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

# భక్తిశ్రద్ధలతో దుర్గామాత ప్రతిష్ఠాపాన మహోత్సవం వేడుకలు

**తాండూరు, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్ హాజరయ్యారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన భక్తులు దుర్గామాతను దర్శించుకునేందుకు ఆసక్తి చూపారు. అమ్మవారి ప్రతిష్ఠాపనతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్ పాల్గొని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నిరంతరం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా జరుపుకునే దసరా పండుగ సందర్భంగా దుర్గామాతను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించింది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నట్లు చెప్పారు.



# నవోదయనగర్ కాలనీలో ఘనంగా కమాన్, మహనీయుల విగ్రహాల ప్రారంభోత్సవం





**మహనీయుల ఆశయాలకు ఘన నివాళి.. నవోదయనగర్ కాలనీకి మరో ప్రత్యేక గుర్తింపు**

**ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,అక్టోబర్ 11 ప్రజాజ్యోతి** :మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయనగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో నిర్మించిన నూతన కాలనీ కమాన్‌తో పాటు, భారతదేశ సామాజిక న్యాయం, సమానత్వం, దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలైన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ప్రొఫెసర్ జయశంకర్ ల విగ్రహాలను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల ఏర్పాటు ద్వారా వారి త్యాగాలు, సేవలు, ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు, సమానత్వం, సామాజిక న్యాయం, దేశభక్తి విలువలను చాటిచెప్పేలా ఈ కార్యక్రమం నిలిచింది. కాలనీ అభివృద్ధికి, ఐక్యతకు ప్రతీక గా నిలిచే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీ పెద్దలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం కాలనీ వాసుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. మహనీయుల ఆశయాలే మనకు మార్గదర్శకం.. అభివృద్ధే మనందరి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యక్రమానికి తమ సాన్నిహిత్యాన్ని అందించారు. అలాగే కాలనీ అధ్యక్షులు సింగపాక లింగం, కొయ్యడ జయపాల్, భూపతి అశోక్, కత్తుల రాజ్ కుమార్, గొట్టే పోచయ్య, వేల్పుల రాములు, వేల్పుల అనోక్, కుందేళ్ళ రాము, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, నవీన్ గౌడ్,తుడం నర్సింగ రావు, రామక్రిష్ణ, పూస రమేశ్, శేఖర్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, యాకూబ్, దామెర కుమార్, కుండ కుమార్, వసంతరావు, తాల్లపల్లి లింగం, కిరణ్, దండెం నరేందర్ మహిళా నాయకులు భాగ్యమ్మ, పర్వీన్, జ్యోతి, సంతోష, కొమురమ్మ, లక్ష్మీనర్సమ్మ, భాగ్య, తార తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ ఆలయ ముఖ ద్వారము ప్రారంభోత్సవం

**అతిథిగా పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,అక్టోబర్ 11,( ప్రజా జ్యోతి ):** రామంతాపూర్‌లోని ఇందిరానగర్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మార్కండేయ ఆలయ కమాన్ ను ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి సిరిసాల విజయ ప్రకాష్,కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య సలహాదారులు పి.వి.రాం నర్సయ్య ,గుండ్ల రవీంద్ర కుమార్,ఉపాధ్యక్షులు వర్కల స్వామి, ఏలే రమేష్, సంగిశెట్టి యాదగిరి, సహాయ కార్యదర్శి రాపోలుశేఖర్, సంయుక్త కార్యదర్శి గజం మురళి, సహాయ కోశాధికారి దునుకమురళీ కార్యనిర్వాహక సభ్యులు సంఘం వేణు మునగపాటి నరసింహ కార్యవర్గ సభ్యులు ఉలుగొండ నారాయణదాసు, పందాల నర్సింలు, గారిపల్లి లక్ష్మీనారాయణ, గంజి సురేష్, మిరియాల సందీప్, గంజి గణేష్, ఈడెం బాలు,దేవాలయ కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కాల పెంటయ్య, ఫౌండర్ సకినాల కృష్ణ, రాపోలు రాములు తిరందాసు వెంకటేష్, గుర్రం అంబయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి, వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం, ఫౌండర్ చింతల సత్యనారాయణ,తిరందాసు శేషయ్య, చిక్క సత్యనారాయణ, బిక్షమయ్య, వీరేశం, గంజి వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు రఫీక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్,పూస సత్తన్న,నామ్ రాజిరెడ్డి జంగయ్య, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి శ్రీధర్, గరిక సుధాకర్, భాస్కర్, అశోక్, జంగయ్య,నరేష్, నవీన్, సంతు, మహేష్, రవి, నర్సింహా, రాములు అంబికా, శోభ, శ్రీ లత, పద్మశాలి సంఘం ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ డిజైనర్ స్టోర్ వియోనారా ప్రారంభం





**ఫ్యాషన్ ప్రపంచంలో నయా అధ్యాయం**

**ఒకే వేదికపైకి భారతీయ వర్ధమాన, ప్రముఖ డిజైనర్లు**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** దేశంలో ఉన్న వర్ధమాన, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల ప్రత్యేక కలెక్షన్లను ఒకే గొడుగు కిందకు తెస్తున్న అత్యాధునిక మల్టీ డిజైనర్ స్టోర్ వియోనారా బంజారాహిల్స్‌లో ప్రారంభమైంది. ఆన్‌లైన్ ఫ్యాషన్,ప్రత్యక్ష ఇన్-స్టోర్ షాపింగ్ అనుభవంతో ఏర్పాటైన ఈ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్ ఉ సీఎం ప్రజావాణి ఇన్‌చార్జ్ గద్వాల విజయలక్ష్మి, జెట్‌సెట్‌గో వ్యవస్థాపకురాలు,సీఈఓ కనికా టేక్రివాల్,ఫిక్కీ ఫ్లో జాతీయ వైస్ చైర్‌పర్సన్ కామిని సరాఫ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వియోనారా వ్యవస్థాపకురాలు హృత్విఖ ఆర్ జైన్ మాట్లాడుతూ విలక్షణత,సరికొత్త శైలి, మూస పద్ధతులకు భిన్నమైన ఫ్యాషన్‌ను కోరుకునే వినియోగదారులకు ఇది ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు.షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచేందుకు, వియోనారా ఇన్-స్టోర్ డిజిటల్ క్యాటలాగ్‌ను ఆన్‌లైన్తో అనుసంధానించిందన్నారు.దీని వల్ల డిజిటల్‌గా బ్రౌజ్ చేయడం, స్వయంగా స్టోర్‌లో కొనుగోలు చేయడం మధ్య ఒక సులభమైన సమన్వయం ఏర్పడుతుందని తెలిపారు. సమకాలీన లగ్జరీని, కాలాతీతమైన సౌందర్యాన్ని మేళవిస్తూ, బహుముఖ, విలక్షణమైన, ప్రత్యేక వేడుకలకు సరిపోయే ఫ్యాషన్ కోరుకునే కస్టమర్ల అభిరుచులను ఈ స్టోర్ తీరుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వియోనారా వ్యవస్థాపకురాలు రేఖ కిమ్తీ మాట్లాడుతూ ఈ కలెక్షన్లలో వెస్ట్రన్ వేర్, ఇండో-వెస్ట్రన్ దుస్తులు, పండుగల స్పెషల్ ఎడిట్స్, మెన్స్‌వేర్‌లతో పాటు యాక్సెసరీస్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. లిమిటెడ్ ఎడిషన్ పండుగ కలెక్షన్లు, ప్రీమియం లుక్‌తో సరసమైన ధరల్లో లభించే వెండి ఆభరణాలు, బ్యాగులు, పాదరక్షలు, పెర్ఫ్యూమ్‌లు తదితర ఉత్పత్తులు కూడా ఈ స్టోర్‌లో కలవన్నారు. నగర ఫ్యాషన్ సంస్కృతి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో, ప్రీమియం ప్రెట్ కలెక్షన్ల కోసం నగరవాసులు ఇతర మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా డిజైనర్ ఫ్యాషన్‌ను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. డిజైనర్లకు అందుబాటు ధరల్లో ఆఫ్‌లైన్ వేదికను అందిస్తూ, కస్టమర్లకు ఆత్మవిశ్వాసంతో కూడిన షాపింగ్ అనుభవంతో.. సృజనాత్మకత, సమకాలీన జీవనశైలిల సంగమంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# వైభవంగా బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**హాజరై ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు గారి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి బ్యాగరి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోల లక్ష్మయ్య, జోగు బాలరాజ్,కుమ్మరి వెంకటేష్,బండి కృష్ణ,తుప్పర రవీందర్,రవి నాయక్,ఎస్ సుధాకర్, కుమార్, కమిటీ సభ్యులు మాసుల అంజయ్య ముదిరాజ్, మాసుల లక్ష్మయ్య ముదిరాజ్,ఇప్పల రమేష్,ఇప్పల గిరి ముదిరాజ్,నరసింహా ముదిరాజ్,ఇప్పల కుమార్ ముదిరాజ్,ఇప్పల ఆంజనేయులు, ఇప్పల సురేష్ ముదిరాజ్,ఇప్పల వెంకటేష్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, వెంకట్,సురేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**ఎల్బీనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీలో అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఎంపికలో ముత్యాల విజయ మొదటి, అరుణ రెండో, శోభారాణి మూడో బహుమతి సాధించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.నర్సింగ్‌రావుకు అంబేద్కర్ వర్సిటీ గౌరవ డి.లిట్ పట్టా



**హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ చిత్ర దర్శకుడు, చిత్రకారుడు, ఛాయాగ్రాహకుడు, కవి, క్యూరేటర్ బి.నర్సింగ్‌రావుకు చలనచిత్ర రంగం, సాహిత్యం, దృశ్య సంస్కృతి, తెలంగాణ కళా వారసత్వ పరిరక్షణలో విశేష సేవలకుగాను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టర్ ఆఫ్ లెటర్స్(డి.లిట్.) పట్టాను ప్రదానం చేయనుందని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్‌ఎటి) సమన్వయకర్త కట్టా ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఐదు జాతీయ చలనచిత్ర పురస్కారాలు, నంది అవార్డులు సహా పలు గౌరవాలు అందుకున్న నర్సింగ్‌రావు, 'ఆర్ట్ ఎట్ తెలంగాణ' గ్రంథం ద్వారా తెలంగాణ కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పారని తెలిపారు.

## మీ ప్రయోజనం కోసం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయకండి

**పెంజర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్ హెచ్చరిక**

**పెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి దోఖా లేదు**

**కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి ఎవరు చేరలేదు**



**కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం సరి కాదని పెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి డోకా లేదని పెంజర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్ అన్నారు.ఈ సందర్భంగా దేశాల రమేష్ ఫోన్లో మీడియాతో మాట్లాడుతూ.. పెంజర్ల గ్రామం నుంచి కొందరు నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారని సోషల్ మీడియా ద్వారా తెలిసినట్టు ఆయన పేర్కొన్నారు.కాగా పెంజర్ల గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కానీ కార్యకర్తలు కానీ బిఆర్ఎస్ పార్టీలోకి చేరలేదని కేవలం వారి రాజకీయ ప్రయోజనం కోసం ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు స్థానిక ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులే విజయ ఢంకా మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ అని గతంలో పుట్టగొడుగులు లాగా పుట్టుకొచ్చిన ప్రాంతీయ కార్యాలయం వద్ద ఆదివారం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, సీనియర్ నాయకులు రవికుమార్ గౌడ్, ఎమ్మెల్సీ నియోజకవర్గ కో-కన్వీనర్ మనోజ్ యాదవ్, డివిజన్ కన్వీనర్, కో-కన్వీనర్లు గిరీశ్, నాగరాజు, భార్గవితో పాటు బీజేపీ నాయకులు నల్లోళ్ల శేఖర్, రమేష్, హర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. పట్టభద్రులు ఓటరు నమోదుకు ముందుకు రావాలని నాయకులు సూచించారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుకు బీజేపీ హెల్ప్ డెస్క్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ బోయిన్‌పల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, సీనియర్ నాయకులు రవికుమార్ గౌడ్, ఎమ్మెల్సీ నియోజకవర్గ కో-కన్వీనర్ మనోజ్ యాదవ్, డివిజన్ కన్వీనర్, కో-కన్వీనర్లు గిరీశ్, నాగరాజు, భార్గవితో పాటు బీజేపీ నాయకులు నల్లోళ్ల శేఖర్, రమేష్, హర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. పట్టభద్రులు ఓటరు నమోదుకు ముందుకు రావాలని నాయకులు సూచించారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా తుల్జా భవాని అమ్మవారి దర్శనం



శేరిలింగంపల్లి, అక్టోబర్ 11, (సాక్ష్యం): శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి తారా నగర్ లోని శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ఆదివారం మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తారా నగర్ తుల్జా భవాని అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి వివిధ విశేష అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి ప్రణీత్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి ప్రజలు, తారా నగర్ కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు బాధ్యులెవరు? అధికారులా.. బిల్డర్లా.. ప్రభుత్వమా





## మాదాపూర్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు.. టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల అనుమానాలు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.సృజన అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించినట్లు పేర్కొంటున్న స్థానికులు, క్షేత్రస్థాయిలో ఆ ఆదేశాలు ఎంతవరకు అమలవుతున్నాయో పరిశీలించాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిసినా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**ముడుపుల ఆరోపణలపై విచారణ జరగాలి!**

అక్రమ నిర్మాణాలకు సంబంధించి కొందరు అధికారులు ముడుపులు తీసుకుంటున్నారనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? అక్రమ నిర్మాణాల వెనుక ఎవరైనా అధికారుల సహకారం ఉందా? నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలకు సౌకర్యాలు ఎలా కల్పిస్తున్నారు?**

అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్న ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎలా కల్పిస్తున్నారనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. నిర్మాణాల అనుమతులు, భవన నిబంధనలు,సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన తర్వాతే అధికారులు వాస్తవ పరిస్థితిని వెల్లడించాల్సి ఉంది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందినప్పుడు వాటిని పరిశీలించి,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది.

**ప్రభుత్వ ఆదాయానికి నష్టమా? ప్రజలకు నష్టమా?**

నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో రహదారులపై రద్దీ,పార్కింగ్ సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, అగ్నిమాపక వాహనాల రాకపోకలకు ఆటంకాలు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అలాగే, భవన అనుమతులు,పన్నులు,ఇతర చట్టబద్ధ చెల్లింపుల విషయంలో ఉల్లంఘనలు జరిగితే ప్రభుత్వ ఆదాయంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో అక్రమ నిర్మాణాలకు కేవలం నిర్మాణదారులే బాధ్యులా? వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? ఉన్నతాధికారుల ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. మాదాపూర్ డివిజన్ పరిధిలోని నిర్మాణాలపై సమగ్ర తనిఖీలు చేపట్టి, అనుమతులు లేని లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత అధికారులు ఇప్పటివరకు చేపట్టిన తనిఖీలు, జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన బాధ్యత ఎవరిది? వాటిని నిర్మిస్తున్న వారిదా? వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులదా? లేక వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాల్సిన ప్రభుత్వానిదా? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను పరిశీలించి పై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఢిల్లీలో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులు దుర్మార్గం.!

**దుర్మార్గమైన చర్యకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వం.!**

**జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి.?**

**డిమాండ్ చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి సామెల్**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11 ప్రజాజ్యోతి:** ఢిల్లీలో అక్రమ అరెస్టును ఆపాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి సామెల్ డిమాండ్ చేశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామ చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులను, యువజన, విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, ఆదివారం ఇబ్రహీంపట్నంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సామెల్ మాట్లాడుతూ... ఢిల్లీలో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎంఎ బేబీ పొలిట్, బ్యూరో సభ్యులు బివి రాఘవులు, అరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి ఇతర కేంద్ర కమిటీ సభ్యులను, యువజన, విద్యార్థి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు సరైనది కాదన్నారు. సిపిఎం కేంద్ర కార్యాలయాలపై పోలీసులు దాడి చేసి పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. జ్ఞానేష్ కుమార్ మోడీకి ఒక ఏజెంట్ గా వ్యవరిస్తున్నారని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా ఉన్నారనే సాకుతో ముస్లిం, క్రిస్టియన్స్, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ఓట్లను దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను రద్దు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గపు చర్యకు నిరసనగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జ్ఞానేష్ కుమార్ తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడాలని, లేని పక్షంలో ఎన్నికల కమిషనర్ తో పాటు మోడీ కూడా రాజీనామా చేయాలనే డిమాండ్ దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు బుగ్గరాములు, జగన్, అంజయ్య, గోరెంకల నర్సింహ, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, సీపీఎం నాయకులు ఆమనగంటి వెంకటేష్, ప్రభుదాసు, ప్రకాష్ కరత్, మహేష్, సాయికుమార్, విజయ్, యాదగిరి, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదు




**మూసి సుందరీకరణ పేరుతో అదరపు భూసేకరణ ఆపేయాలి**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక నాయకులు**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** మూసి సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక నాయకులు పేర్కొన్నారు.

మూసీ సుందరీకరణ పేరుతో బఫరోజోన్కు మించి భూములు సేకరించడాన్ని నిలిపివేయాలని కోరుతూ ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన అధికారిక నివాసంలో కలిసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ లోని దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతానికి చెందిన బాధిత నివాసితులు కూడా మంత్రిని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే బఫర్ జోన్ పరిధిని దాటి 500 మీటర్ల వరకు భూములు సేకరించాలనే ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని నివాసితులు తెలిపారు. బఫర్ జోన్ పరిధిలోని భూములకే సేకరణను పరిమితం చేయాలని, ఇతర అభివృద్ధి పనులు, హోటళ్ల నిర్మాణాల కోసం అదనపు భూములు సేకరించే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తమ భూములు కోల్పోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కీలక నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత మంత్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బాధితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ కు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని బిఎల్ వై హోమ్స్ వద్ద బీజేపీ హాఫీజ్‌పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనుషా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై మహిళలకు, ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని,ప్రకృతిని పూజిస్తూ పూలతో తల్లి బతుకమ్మను ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి, మన సాంస్కృతిక వారసత్వానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మన పండుగలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బి ఎల్ వై హోమ్స్ వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో హాఫీజ్‌పేట్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, ఆడపడుచులు పాల్గొని తమ బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలు, సాంస్కృతిక సందడి ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బోయిని అనుషా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించే కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నాయకులు, మహిళలు, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా నల్లపోచమ్మ అమ్మవారి దర్శనం



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి వివిధ విశేష అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, సుధీర్, పవన్, శ్రీకాంత్, కొమురయ్య, నర్సింగరావు, నాగేశ్, మల్లేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాసంగిపై సీఎం సమీక్ష..రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం

**నేడు ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన**

**రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని**



**తలకొండపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో యాసంగి సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది. నేడు ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్వహించే సమీక్షా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తలకొండపల్లి మండలంలోని తలకొండపల్లి,గట్టుఇప్పలపల్లి,వెల్జాల రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి వి.రేణుక చక్రవర్తిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్షపాతం లోటు,వాతావరణ మార్పుల ప్రభావం,పంటల ఎంపిక,నీటి వనరుల సమర్ధ వినియోగం,ప్రత్యామ్నాయ సాగు విధానాలు,యాసంగి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు,వాతావరణ నిపుణులు సూచనలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు,సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు ,రైతులకు ఉపయెగపడే డీలర్లు,అధికారులు, రైతులు,మహిళా సంఘాల సభ్యులు,తదితరులు తమ సమీప రైతు వేదికలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారిణి కోరారు.

## ఈ నెల 14,15 తేదీల్లో రెగ్యులర్ కోటా, 16 వ తేదీన ప్రత్యేక కోటా అగ్రికల్చర్ బీ ఎస్సీ సీట్లకి కౌన్సిలింగ్

**పిజెటిఎయూ రిజిస్ట్రార్ డాక్టర్ సిఎచ్. విద్యాసాగర్**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** 2026-27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని రెగ్యులర్ కోటా బీ ఎస్సీ( ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్( ఫుడ్ టెక్నాలజీ) కోర్సులలో మిగిలిన సీట్లకి మూడవ దశ కౌన్సిలింగ్ ని ఈ నెల 14వ తేదీ( బుధవారం), 15 వ తేదీ( గురువారం) నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటన లో వెల్లడించారు. అదే విధంగా ప్రత్యేక కోటా బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల లో మిగిలిన సీట్లకి ఈ నెల 16 వ తేదీ( శుక్రవారం) కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ వివరించారు. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో జరగనున్నాయని ఆయన తెలిపారు. సీట్లు, ఫీజులు,కౌన్సిలింగ్ కి తీసుకొని రావాల్సిన ధృవపత్రాలు.. తదితర వివరాలని విశ్వవిద్యాలయం వెబ్ సైట్. లో చూడవలసింది గా తల్లితండ్రులు, విద్యార్థుల కి రిజిస్ట్రార్ +.జు.జప్త విద్యాసాగర్ సూచించారు.

# తారానగర్ మల్లన్న స్వామి ఆలయం సమీపంలో బతుకమ్మ వేడుకలు




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. తారానగర్ మల్లన్న స్వామి ఆలయం సమీపంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, ఆడపడుచులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. తొగరు. ఓమేష్, దశరథ్ ముదిరాజ్, నీలి. జ్ఞానేశ్వర్, టక్ అశోక్,జి.మల్లేష్,మనోజ్,కుమార్,గోపాల్ రాజు,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని నింపాయి.ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, మధ్యలో గౌరమ్మను ప్రతిష్ఠించి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ,కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళల సమూహ గీతాలు, బతుకమ్మ పాటలతో ఆ ప్రాంతమంతా పండుగ శోభ సంతరించుకుంది.

**ప్రకృతిని పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ**

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతిపై వారికున్న ఆరాధనా భావానికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా పూలతో దేవుడిని పూజించే సంప్రదాయం ఉండగా, బతుకమ్మ పండుగలో పూలనే దేవతా స్వరూపంగా భావించి పూజించడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేయడం, గౌరమ్మను పూజించడం, సంప్రదాయ పాటలతో సంబరాలు జరుపుకోవడం ఈ పండుగలోని విశిష్టత అని వివరించారు. బతుకమ్మ అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, కుటుంబ బంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను నేటి తరం పిల్లలకు పరిచయం చేయడంతో పాటు, తెలంగాణ భాష, పాటలు, జానపద కళలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సంప్రదాయాల పరిరక్షణకు సమిష్టి కృషి...

కాలనీల్లో ఇటువంటి పండుగలను సమిష్టిగా నిర్వహించడం వల్ల మహిళలు, పిల్లలు, యువత మధ్య స్నేహభావం, ఐక్యత మరింత బలపడతాయని నిర్వాహకులు తెలిపారు. బతుకమ్మ వేడుకలు మహిళలకు తమ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే గొప్ప వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. తారానగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం మహిళల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు కాలనీవాసులందరినీ ఒకచోట చేర్చింది.ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాలని ఆకాంక్షించారు.

వేడుకల్లో పాల్గొన్నవారు ఉగ్ర ధనకళ్యాణి, బి. సరస్వతి, తొగరు ఉమారాణి, తొగరు రచన, నీలి దుర్గ,గడ్డమీది ఈశ్వరమ్మ,డి.కవిత,డి.రాణి, రజిని, టక్ శ్వేత (సోనీ), గంధం లక్ష్మి, టి.భవాని, ఇ.అంబిక,అంకోశం రోజా,అంకోశం లత,చెల్లా సత్యమ్మ, చల్లా మాధురి,జి.లక్ష్మి,డి.కృష్ణవేణి, సంధ్య, రాధిక,అంకోశం లక్ష్మమ్మ, జి.శాలిని,ఇ. హర్షిత,కూచిపూడి లక్ష్మీ మనోహరి,టి.ఆకాంక్ష, వైష్ణవి, టక్ ఆద్య, టక్ ఆశ్రిత,టి.హెన్సిక,వర్షిత, చెల్లా క్రియాన్షి,విద్ధు,హర్షిని,తనుశ్రీ, శివశ్రీ,ఆద్య, వాసవి తదితర మహిళలు,విద్యార్థులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీకి బిగ్ షాక్ - కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో చేరికలు




## పెంజర్లలో గులాబీ జోష్ – బీఆర్ఎస్ లోకి 54 మంది భారీ చేరికలు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నందిగామ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడింది. గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు, మాజీ సర్పంచ్ వనం బాలరాజ్ గారి ఆధ్వర్యంలో 54 మంది యువకులు, నాయకులు ఒక్కసారిగా బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. షాద్ నగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఘన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు వారందరికీ స్వయంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ..."పెంజర్ల గ్రామం నుండి ఇంత పెద్ద ఎత్తున యువత, పెద్దలు బీఆర్ఎస్ లోకి రావడం చాలా సంతోషం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. బీజేపీ మతత్వ విధానాలు ప్రజలకు నచ్చడం లేదు. అందుకే కేసీఆర్ గారు చేసిన అభివృద్ధిని గుర్తుచేసుకుని మళ్ళీ గులాబీ గూటికి వస్తున్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఉంటుంది" అని అన్నారు.

**పార్టీలో చేరిన ప్రముఖులు:**

మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్, వన్నం రవి తో పాటు పాముల శేఖర్, కందివనం నవీన్ కుమార్, మోకర్ల శివ, కోట నవీన్, గడ్డమీది మల్లేష్ తదితర 54 మంది.

ఈ కార్యక్రమంలో వనం బీరయ్య, బ్యాగరి రాజు, కుమ్మరి పోచయ్య, పలుగుట్ట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ శివాలయ నూతన ముఖ ద్వారము ప్రారంభోత్సవం



**ఉప్పల్, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి)** రామంతపూర్ పద్మశాలి సంఘం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు, డి-మార్ట్ వద్ద గల శ్రీ భక్త మార్కండేయ శివాలయ నూతన ఆర్చ్ ( ముఖ ద్వారము ) ప్రారంభోత్సవం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ విచ్చేసి ఆర్చ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,తిండేరు హనుమంతరావు, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,మాజీ అధ్యక్షులు వల్లపు జగన్ యాదవ్,గడ్డం సాయికిరణ్ తాళ్ల బాలకృష్ణ గౌడ్, పాల్గొని ఉపన్యసించారు. పార్టీలతీతంగా నాయకులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, పద్మశాలి సంఘానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.ముఖ ద్వారానికి సహకరించిన ముఖ్యదాతలు గుండ్ల రవీందర్,జన్ను వెంకటయ్య లను ప్రత్యేకంగా ఎంపీ, ఎమ్మెల్యే, కమిటీ వారు గజమాల శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది,,

ఈ కార్యక్రమం లో రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండా కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి సిరిశాల విజయప్రకాష్ గారు, కోశాధికారి కొంగరి బాలచంద్రయ్య

సలహాదారులు పి.వి.రాం నర్సయ్య, గుండ్ల రవీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు వర్కల స్వామి, ఏలే రమేష్, సంగిశెట్టి యాదగిరి, సహాయ కార్యదర్శి రాపోలుశేఖర్, సంయుక్త కార్యదర్శి గజం మురళి, సహాయ కోశాధికారి దునుకమురలీ కార్యనిర్వాహక సభ్యులు సంఘం వేణు మునగపాటి నరసింహ కార్యవర్గ సభ్యులు ఉలుగొండ నారాయణదాసు, పండాల నర్సింలు, గారిపల్లి లక్ష్మీనారాయణ, గంజి సురేష్, మిరియాల సందీప్, గంజి గణేష్, ఈడెం బాలు దేవాలయ కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, వైస్ చైర్మన్ వర్కాల పెంటయ్య, ఫౌండర్ సకినాల కృష్ణ, రాపోలు రాములు తిరందాసు వెంకటేష్, గుర్రం అంబయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి, వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం, ఫౌండర్ చింతల సత్యనారాయణ, తిరందాసు శేషయ్య,చిక్క సత్యనారాయణ గంజి వెంకటేష్, చింతకింది ప్రవీణ్, పాల్గొనడం జరిగింది, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కీర్తిరెడ్డి సందడి

హైదరాబాద్ ధర్నా చౌక్ లో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధూమ్ ధామ్ గా బతుకమ్మ వేడుకలు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ సతీమణి,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, బిజెఎల్ పి లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సతీమణి కవితారెడ్డితో కలిసి వేడుకల్లో పాల్గొన్న కీర్తి రెడ్డి.వేడుకల్లో భాగంగా ముఖ్య అతితులను ఘనంగా సన్మానించిన బండారు దాత్తాత్రేయ,విజయ లక్ష్మి.స్పెషల్ ఎట్రాక్షన్ గా డీజేపాటలు.. బతుకమ్మ ఆటలు –ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఆహ్వానితులు స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కీర్తి రెడ్డి.డీజే పాటకు లయ బద్దంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడిన తీరు వేడుకల్లో హైలెట్ గా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ .నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రకృతి పూలు, పసుపు కుంకుమలనే గౌరమ్మ ( దేవత)గా కొలిచి మెక్కే అరుదైన కల్చర్, ఆ గౌరమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.తెలంగాణ ఆడపడుచులందరికి పేరు పేరున బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

## చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో అట్టహాసంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం




**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఆదివారం మొదటి రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఘనంగా శ్రీయాగం మరియు శ్రీ సాకేత రామచంద్రునికి విశేష అభిషేకం దివ్యసాకేతక్షేత్రం మరియు స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 20 వరకు దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఆధ్యాత్మిక శోభ మధ్య కన్నులపండువగా కొనసాగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన ఆదివారం ఉదయం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో విశేషమైన శ్రీయాగం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ఈ యాగ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అలాగే, నేడు చిత్తా నక్షత్రం పర్వదినం కావడంతో.. శ్రీ సాకేత రామచంద్రుడికి వైభవంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు. నవరాత్రి ఉత్సవాల మొదటి రోజే ఇటు అమ్మవారి విశేష అలంకరణ, అటు శ్రీయాగం, చిత్తా నక్షత్ర అభిషేకం వంటి కార్యక్రమాలతో క్షేత్రమంతా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లింది.

## ఆధ్యాత్మిక చింతన,భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్సీ నాగరి కుంట నవీన్ కుమార్ రెడ్డి

ఇప్పల కట్ట వద్ద బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



**కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ నాగరి కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు గారి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరి కుంట నవీన్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శివ చారి,సాగర్,అనిల్,కమిటీ సభ్యులు మాసుల అంజయ్య ముదిరాజ్,మాసుల లక్ష్మయ్య ముదిరాజ్,ఇప్పల రమేష్,ఇప్పల గిరి ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,ఇప్పల కుమార్ ముదిరాజ్,ఇప్పల ఆంజనేయులు,ఇప్పల సురేష్ ముదిరాజ్,ఇప్పల వెంకటేష్ ముదిరాజ్,లింగం ముదిరాజ్, వెంకట్,సురేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామములో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో ఆదివారం బతుకమ్మ పండుగ రెండవ రోజు పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాయంత్రం బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. ఆదివారం యంపీ థియేటర్ లో పర్ణిక మాన్య వారి శిష్య బృందం చే అమ్మవారి కీర్తనలను ఆలపించారు.తరువాత శంకరానంద కళాక్షేత్ర నాట్య గురువులు డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ శిష్య బృందం మార్గం ప్రదర్శన లో నోటు స్వరం, పుష్పాంజలి,శ్లోక కవిక్కల్. నటేశ కౌతం అలరిపు, కళ్యాణి జతిస్వరం, పార్వతి బృందం అంశాలను కళాకారులూ శార్ధ, సమన్వి, శ్రీయుక్త, యాషిక, శ్రీనిధి,లాస్య,ఇషాని,అదితి, సహన,సాహితి, సుకృతి, వేద రావు మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఈ నెల 13న ఆమనగల్లులో ఐక్యత ఫౌండేషన్ 25వ మేగా జాబ్ డ్రైవ్





**నిరుద్యోగ యువతకు ఉపాధి..మహిళల సాధికారత..ప్రజారోగ్య పరిరక్షణే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం**

**తలకొండపల్లి మండల నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**తలకొండపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం,మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడటం,ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం నియోజకవర్గంలోని ఆరు మండలాల మీడియా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న మంగళవారం ఆమనగల్లులో 25వ మేగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ,డిప్లొమా విద్యార్హతలు కలిగి,18 నుంచి 35 సంవత్సరాల వయస్సున్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉద్యోగ వివరాలు,వేతనాలు,పని ప్రదేశంపై స్పష్టతతో పాటు నియామక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఎస్సీ,ఇంటర్,డిగ్రీ,డిప్లొమా వయస్సు 18-35 ఏళ్లు ఉన్న యువతీ యువకులకు వేతనం రూ.15,000 (పీఎఫ్ రూ.1800, ఈఎస్ఐ రూ.113,వృత్తి పన్ను రూ.150 పోను నెట్ రూ.12,937). అదనంగా నివాస భత్యం రూ.2000, హాజరు బోనస్ రూ.1500,షిఫ్ట్ అలవెన్స్,ఉచిత రవాణా,భోజనం ఉంటాయన్నారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అలాగే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఉచిత కంటి పరీక్షలు 26,091 మందికి నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఫౌండేషన్ ద్వారా కంటి చికిత్స పొందిన 18,001 మందికి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.983 మందికి కంటి ఆపరేషన్ నిర్వహించి వారికి అవసరమైన కంటి అద్దాలు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను ఫౌండేషన్ సభ్యులు ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరుగుతుందని అలాగే ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఆరు మండలాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని 30,000 వేల మందికి పైగా సందర్శించి సద్వినియోగం చేశారని ఆయన వెల్లడించారు.గ్రామీణ యువతకు ఉపాధి కల్పనతో పాటు గ్రామాల్లో పరిశుభ్రమైన తాగునీరు,ప్రజారోగ్య పరిరక్షణకు తమ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమాన్ని తలకొండపల్లి,వెల్దండ మండలాల్లోని 63 గ్రామ పంచాయతీల పరిధిలో 134 గ్రామాల్లో విజయవంతంగా పూర్తిచేసినట్లు తెలిపారు.ప్రత్యేక యంత్రాల సహాయంతో గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచినట్లు వివరించారు.మరో రెండు రోజుల్లో కల్వకుర్తి మండలంలో మూడో విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,చంద్రశేఖర్,కొండల్,తల్లోజు రఘు,యాదయ్య,కాలే మహేష్, శ్రీపతి,శేఖర్,విజయ్ కుమార్,నాగిళ్ల శివ,శ్రీను, మల్లేష్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతినగర్ కాలనీలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

పాటలు, ఆటలతో సందడిగా వేడుకలు.. బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిన మహిళలు



**అల్వాల్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** అల్వాల్ పరిధిలోని జ్యోతినగర్ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలంతా ఒకచోట చేరి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను అలంకరించి, వాటి చుట్టూ చేరి జానపద గీతాలు ఆలపిస్తూ, ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రత్యేకతను మహిళలు వివరించారు. ప్రకృతిని ఆరాధించడం, పూలను పూజించడం, మహిళల మధ్య ఐక్యతను పెంపొందించడం వంటి బతుకమ్మ పండుగ విశిష్టతలను తెలియజేశారు. సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో శివలీల, మాధవి, శోభ, లత, పద్మ, జ్యోతి, షోనా, రజని, మధురి, రామాదేవి, స్వాతి, మౌనిక, శ్రావణి, మౌనిక, ధనలక్ష్మి, లావణ్య, స్వాతి, దివ్య, మానస తదితర మహిళలు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పాటలు, నృత్యాలతో కాలనీ అంతటా పండుగ వాతావరణం నెలకొంది.

# షాద్‌నగర్‌లో బయటపడ్డ 'బోగస్ సర్జరీల' నెట్‌వర్క్!

దాదాజీ క్లినిక్‌లో ఒకరి తర్వాత ఒకరు బలి..వరుసగా వెలుగులోకి వస్తున్న బాధితుల రోదనలు!
హోమియోపతి ముసుగులో చీకటి ఆపరేషన్లు..కార్పొరేట్ ఆసుపత్రుల పాలవుతున్న రోగులు!
యశోద, ఏఐజీల పాలవుతున్న బాధితులు.. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న 'దాదాజీ క్లినిక్' చీకటి దందా!
ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కొడుకు అండతోనే ఈ దందానా?
యంత్రాంగం నిద్ర నటిస్తోందా?
తక్షణమే క్లినిక్‌ను సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాధితులు డిమాండ్!

**రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ నడిబొడ్డున, అధికార యంత్రాంగం కళ్లెదుటే ప్రజారోగ్యం నిలువునా బలిపీఠమెక్కుతోంది. బోర్డుపై హోమియోపతి డిప్లొమా.. లోపల మాత్రం మత్తు మందులు, ఆపరేషన్ బ్లేడ్లతో అడ్డగోలు శస్త్రచికిత్సలు! షాద్‌నగర్ పరమేశ్వర థియేటర్ సమీపంలోని 'దాదాజీ క్లినిక్' కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమ సర్జరీల దందాలో అమాయక ప్రజలు శాశ్వత వైకల్యానికి, ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. జర్నలిస్ట్ జాంగిలి సురేందర్‌పై జరిగిన అనాలోచిత శస్త్రచికిత్స వికటించి ప్రాణాల మీదికి వచ్చిన ఘటన మరువకముందే, తమకూ అదే తరహా నరకం ఎదురైందంటూ వరుసగా బాధితులు బయటకు వస్తుండటం నియోజకవర్గం వ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.

**బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నరకయాతన వెనుక భయానక నిజాలు!**

ఇటీవల ఈ క్లినిక్ వల్ల తీవ్రంగా నష్టపోయిన ఓ బాధితుడు వెల్లడించిన వివరాలు వింటే ఒళ్లు గగుర్పొడుస్తోంది. రక్తమొలల సమస్యతో బాధపడుతూ దాదాజీ క్లినిక్‌కు వెళ్లిన సదరు వ్యక్తికి.. "మూడు రోజుల్లో ఆఫీస్‌కు వెళ్ళిపోవచ్చు, అంతా సెట్ అయిపోతుంది" అని మాయమాటలు చెప్పి ఏకంగా రూ.25,000 దండుకున్నారు. కనీస నిబంధనలు లేని చిన్న డబ్బా లాంటి గదిలో లోకల్ అనస్థీషియా ఇచ్చి శస్త్రచికిత్స పేరిట కోత కోసేశారు. కానీ మరుసటి రోజు నుంచే ఆ బాధితుడికి నరకం మొదలైంది. ఆసన భాగంలో తీవ్ర ఇన్ఫెక్షన్ సోకి చీము పట్టడం, రక్తస్రావం ఆగకపోవడం, భరించలేని నొప్పితో రోగి విలవిల్లాడిపోయాడు. న్యాయం చేయాలని క్లినిక్‌కు వెళితే.. డాక్టర్ ఓదార్చాల్సింది పోయి, బూతులు తిడుతూ దురుసుగా ప్రవర్తించాడని, "నీ ఒక్కడికే ఎందుకు ఇలా అవుతోంది?" అంటూ ఎదురుదాడి చేసి గెంటేశారని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి విషమించి ప్రాణాపాయ స్థితికి చేరడంతో కుటుంబసభ్యులు నగరంలోని ప్రముఖ యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఇన్ఫెక్షన్ తొలగించి, ప్రాణాలు కాపాడేందుకు సుమారు రూ.లక్షన్నర వరకు ఖర్చు చేయాల్సి వచ్చింది. తీవ్ర మానసిక క్షోభతో దాదాపు మూడు నెలల పాటు మంచానికే పరిమితమై, ఆత్మహత్య చేసుకోవాలన్నంత వేదనను అనుభవించానని ఆ వ్యక్తి కన్నీటిపర్యంతమయ్యారు.






**జర్నలిస్ట్ సురేందర్ ఘటనతో బయటపడ్డ అసలు రూపం**

నందిగామ మండలానికి చెందిన జర్నలిస్ట్ జాంగిలి సురేందర్ విషయంలోనూ ఇదే దారుణం పునరావృతమైంది. మొలల సమస్య నయం చేస్తామంటూ డాక్టర్ ఎస్. సైదల్లి రూ.20 వేలు తీసుకుని శస్త్రచికిత్స పేరిట ప్రయోగం చేశారు. ఆపరేషన్ అనంతరం తీవ్ర నొప్పితో పాటు మలవిసర్జన వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి బాధితుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. సమస్య తీవ్రమై మొరపెట్టుకుంటే నామమాత్రంగా ఎనిమా ఇచ్చి చేతులు దులుపుకోవడమే కాకుండా, "మా వల్ల కాదు.. ఉస్మానియాకో, గాంధీకో వెళ్ళండి" అంటూ బాధ్యతారాహిత్యంగా గెంటేశారు.

**కల్వకుర్తి వాసి నుంచి పసిపిల్లల వరకు.. చాంతాడంత బాధితుల జాబితా!**

దాదాజీ క్లినిక్ బాధితులు ఒక్కరిద్దరితో ఆగడం లేదు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన మరో వ్యక్తి ఇక్కడి చికిత్స వికటించి ప్రాణాలు కాపాడుకోవడానికి ఏఐజీ (ఎూ×+) ఆస్పత్రికి పరుగులు తీశారని బాధితులు చెబుతున్నారు. అంతటితో ఆగకుండా, కనీస విచక్షణ లేకుండా 12-13 ఏళ్ల చిన్నపిల్లల శరీరాలపైనా ప్రయోగాలు చేస్తూ కోతలు కోస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆపరేషన్ పేరిట కోతలు కోయడం, ఇన్ఫెక్షన్లు వచ్చి రోగి పరిస్థితి విషమిస్తే కార్పొరేట్ ఆస్పత్రులకు పొమ్మంటూ చేతులు దులుపుకోవడం ఈ క్లినిక్ నిర్వాహకులకు నిత్యకృత్యంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వ డాక్టర్ నీడలోనే ఈ చీకటి వ్యాపారమా?**

ఈ దందా ఇంత బహిరంగంగా సాగడం వెనుక అధికారిక పలుకుబడి ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. క్లినిక్ నడుపుతున్న డాక్టర్ ఎస్. సైదల్లి (ఐ.ఎ.వీ.ూ.) కుమారుడు డాక్టర్ ఎస్. షాహిద్ (వీడీడీూ) షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ వైద్యుడిగా పనిచేస్తూ, ఇక్కడ ప్రైవేట్ క్లినిక్ బోర్డుపై పేరు వేయించుకుని రోగులను ఆకర్షిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ వైద్యుడి హోదాను అడ్డం పెట్టుకుని అమాయక ప్రజల ప్రాణాలతో హోమియోపతి వైద్యుడి చేత సర్జరీలు చేయిస్తూ ఈ చీకటి సామ్రాజ్యాన్ని నడుపుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**చట్టాన్ని ఖూనీ చేస్తున్న అక్రమ చర్యలు:**

డిప్లొమా కలిగిన వారికి అల్లోపతి పద్ధతుల్లో సర్జరీలు చేసే అర్హత ఏ చట్టమూ ఇవ్వలేదు. ఇది ముమ్మాటికీ క్రాస్ ప్రాక్టీస్, క్వాకరీ చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం.ప్రిస్క్రిప్షన్లపై ఆయుర్వేద సంబంధిత "క్షారసూత్ర" అని రాస్తూ, వాస్తవానికి అల్లోపతి ఆపరేషన్లు చేయడం రోగులను నిలువునా మోసం చేయడమే. అత్యవసర పరికరాలు, నిపుణులైన అనస్థీషియా వైద్యులు, స్టెరిలైజేషన్ లేని ఇరుకు గదుల్లో సర్జరీలు చేయడం రోగులను బలిపీఠం ఎక్కించడమే.

జిల్లా వైద్యాధికారులూ (ఐవీడనూ).. మీ నిఘా నిద్రపోతోందా? పట్టణ నడిబొడ్డున పదుల సంఖ్యలో రోగుల జీవితాలు నాశనమవుతుంటే జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ పేరు ఉండటం వల్లే చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారా లేక తెరవెనుక ముడుపుల మత్తులో జోగుతున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి.

# తలకొండపల్లిలో శిథిలావస్థలో బస్టాండ్లు...ప్రయాణికుల అవస్థలు



**తలకొండపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న బస్ షెల్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని దయనీయంగా మారాయి.పట్టించుకునే నాథుడే కరువై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సంగాయిపల్లి గేట్,బదునాపూర్ గేట్‌తో పాటు తదితర బస్టాండ్ల గోడలపై నాచు,మొక్కలు మొలిచి,లోపల చెత్తాచెదారం దుర్గంధం వెదజల్లుతోంది.చెట్ల కొమ్మలు బస్టాండ్ పైకి అల్లుకుపోయి ప్రమాదకరంగా మారాయి.బస్సు కోసం ఎదురుచూసే మహిళలు,చిన్నారులు,వృద్ధులు,విద్యార్థులు కూర్చునేందుకు స్థలం లేక ఎండలో రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోంది.తలకొండపల్లి నుండి మిడ్జిల్,కల్వకుర్తి ప్రధాన రహదారిలో ఉన్న పలు బస్ షెల్టర్లు ఇదే పరిస్థితిలో ఉన్నాయి.లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ షెల్టర్లను గ్రామ పంచాయతీలు,ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి.రాత్రి వేళల్లో పాములు,తేళ్లు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే మండల అధికారులు,ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అన్ని శిథిల బస్టాండ్లను పరిశీలించి మరమ్మత్తులు చేయించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కొమిరిశెట్టి సాయి బాబా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

నల్లగండ్ల గ్రామానికి చెందిన 100 మంది





యువత బి ఆర్ ఎస్ లో చేరిక

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఊపు వచ్చింది. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్, నల్లగండ్ల గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువత ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.ఈ చేరికల కార్యక్రమం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సమక్షంలో, నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు రాగం జంగయ్య యాదవ్,రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో,కేటీఆర్ యువతకు ఇస్తున్న ప్రోత్సాహంతో నల్లగండ్ల గ్రామ యువత స్వచ్ఛందంగా బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది.యువత శక్తి పార్టీకి మరింత బలం చేకూరుస్తుంది. వారికి పార్టీలో సముచిత గౌరవం,ప్రాధాన్యత కల్పిస్తాము అని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ... సాయిబాబా నాయకత్వంలో,రాగం జంగయ్య యాదవ్ సహకారంతో నల్లగండ్ల అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు చెన్నం రాజు,భిక్షపతి యాదవ్,శంకరి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సాయికుమార్,కిషోర్, సాయి శివ, విలాష్,మహేష్, విజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాపై ఎందుకు కక్ష.. ఏమిటి శిక్ష..

**గిరిజన నాయకురాలు రజిత ఆగ్రహం**

**డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట ఉద్యమ రిలే నిరాహార దీక్షలు**



కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) సిద్ధాపూర్ పరిసర గ్రామాలను టార్గెట్ చేస్తూ డంపు యార్డు తీసుకురావడం ఒక కక్షపూరితమైన చర్య అని గ్రామ గిరిజన నాయకురాలు రజిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గరీబో హటావో నినాదంగా ఆనాటి కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకొని ఈరోజు గరీబోంకో హటావో.. అన్న రీతిలో ప్రజలను గ్రామం నుంచి తరిమేసే దిశగా కుట్రలు పన్నుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాలలో ఉంటూ వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న తమపై ఎందుకు కక్ష కడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. గిరిజనులకు రావాల్సిన 350 ఎకరాల భూమిలో పట్టాలు ఇవ్వకుండా వాటిని కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, లిటికేషన్లు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. పింజెర్ల గ్రామానికి చెందిన ఓ రియాల్టర్ గురించి రజిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూములు మాకే ఉండాలని, లేదంటే ప్రాణాలు అర్పించైనా భూములను కాపాడుకుంటామని అన్నారు. ఇక్కడికి డంపుయార్డు తీసుకురావాలంటే అది మా శవాలను దాటి వెళ్లాల్సి ఉంటుందని సవాల్ చేశారు. డంపు యార్డ్ నుంచి తమ గ్రామాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి పోరాటానికైనా సిద్ధమేనని ఆమె స్పష్టం చేశారు.

# ఎవరో సన్నాసుల మాటలు నమ్మొద్దు.. మీడియా ఎప్పుడూ ప్రజా పక్షమే..

**దంపుయార్డు 100వ రోజు కార్యక్రమంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు కేపీ**

**సిద్దాపూర్ గ్రామస్తులకు మీడియా తరపున సంఘీభావం తెలిపిన కేపి**

**చివరిదాకా అండగా ఉంటామని హామీ**

**సంఘీభావం ప్రకటించిన కొత్తూరు జర్నలిస్టులు భవాని వేణుగోపాల్, హరి జీవన్, మధు, శ్రీనివాస్ గౌడ్, విష్ణు తదితరులు**

**మద్దతు తెలియజేసిన ఫెడరేషన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి తదితరులు**




**కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ఎవరో సన్నాసులు చెప్పే మాటలు నమ్మకండి.. ఎవరో ఒకరిద్దరిని చూసి మీడియాను మొత్తం అపార్థం చేసుకోకండి.. మీడియా ఎప్పుడూ మీ పక్షానే ప్రజల పక్షాననే ఉంటుంది.. మీడియాను వాడుకోవడం కూడా మీ హక్కే. మీ పోరాటానికి నిరంతరం అండగా ఉంటాం.. అని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ అన్నారు. సిద్దాపూర్ లో డంప్ యార్డుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం నూరవ రోజుకు చేరిన నేపథ్యంలో కెపి జర్నలిస్టు బృందంతో కలిసి వారికి కండువాలు కప్పి, పూలమాలలు వేసి మీడియా తరపున రిలే నిరాహార దీక్షలకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ డంప్ యార్డ్ పోరాటంలో మీడియాను కూడా భాగస్వాములను చేయడం సంతోషాన్ని ఇచ్చిందని, అక్షర రూపేనా పూర్తిస్థాయిలో తమ సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు. డంపు యార్డుకు సంబంధించి ఇప్పటికే అనేక వార్తలు, కథనాలు ప్రచురించామని గుర్తు చేశారు. సమస్య పరిష్కారానికి నోచుకోక ఆశలు సన్నగిల్లుతున్న గ్రామస్తులు తమ పోరాటాన్ని ఆపకపోగా, మరింత ఉధృతం చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ సమస్యను ఎంత జటిలం చేసుకుంటే అంత ప్రభుత్వానికే నష్టం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. మేము వార్త రాయలేకపోయినా, సరైన రీతిగా స్పందించకపోయినా ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని అన్నారు. మేము ప్రజలకు మాత్రమే సారదులుగా, వారధులుగా ఉంటామని నాయకులకు కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు కూడా ప్రజలకు వారధిగా ఉండి ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. జర్నలిస్టులు కూడా ప్రజల సేవకులేనని గుర్తించాలని కోరారు. మీడియా విషయంలో ఎలాంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. మీ కష్టం అందరికీ కనిపించాలంటే ఆందోళనను మండల కేంద్రాలు లేదా నియోజకవర్గ కేంద్రాలలో మొదలు పెట్టాలని సూచించారు. ఉద్యమాన్ని పెద్ద ఎత్తున ముందుకు కదిలించాలని, మీడియా అండగా నిలబడతామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీలు ముందుకు వచ్చి ఈ విషయంలో ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కాదు ఇలాంటి సమయంలో కూడా నాయకులు ముందుకు రావాలని ఆయన కోరారు. రాజీ లేకుండా పోరాటం చేస్తున్న సిద్దాపూర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని వెల్లడించారు.

**మీడియా తీరు అభినందనీయం..**

**ప్రొఫెసర్ సతీష్**

సాధారణంగా మీడియా వార్తలకు కవరేజ్ ఇచ్చి చేతులు దులుపుకుంటారు. కానీ ఇక్కడ డంప్ యార్డ్ సమస్యపై మీడియా కూడా ప్రత్యక్షంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇది మొదటిసారిగా ప్రజా ఉద్యమాలలో చూస్తున్నానని అన్నారు. మీడియా ప్రతినిధుల విధులకు ఆటంకం కల్పించకుండా వారి వృత్తి వారిని చేసుకోనివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ పోరాటానికి వచ్చిన మీడియా ప్రతినిధులను ఆయన అభినందించారు. జర్నలిస్టు కేపీతోపాటు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడు భవాని వేణుగోపాల్, అసెంబ్లీ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, హరి జీవన్, రంగనాథ్, శరత్, సాయికుమార్ రెడ్డి, విష్ణు మధుసూదన్, శ్రీనివాస్ గౌడ్, విష్ణు, జేఏసీ నేతలు మినపక ప్రభాకర్ రాంబల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకు ఉద్యమకారుల పట్టుదల

అల్వాల్‌లో 25వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.. ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్



**అల్వాల్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 25వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని దీక్షా శిబిరం వేదికగా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాలని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమానికి గతంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఇకనైనా జాప్యం చేయకుండా, స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఉద్యమకారులకు సంక్షేమ పథకాల ద్వారా తగిన సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు అన్నారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారికి అందాల్సిన ప్రయోజనాలు కల్పించేలా సంక్షేమ విధివిధానాలను త్వరితగతిన ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువచ్చి, తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు కోరారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తూ, హామీల అమలుపై ప్రభుత్వ స్పందన కోసం ఉద్యమకారులు పట్టుదలతో ఎదురుచూస్తున్నారు.

# డిల్లీ నిరసన కార్యక్రమానికి బయలుదేరిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈ నిరసన జరగనుంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఎంపీలు,రాజ్యసభ సభ్యులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు,డీసీసీ అధ్యక్షులు,టీపీసీసీ ముఖ్య నాయకులకు ఆహ్వానం పలికారు.ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హస్తినకు పయనమయ్యారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు ప్రజల గొంతుకను వినిపించే వేదికలని,ఐక్యంగా వినిపించే స్వరం మార్పుకు మార్గం చూపుతుందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

# మేడిపల్లి గ్రామానికి విద్యుత్ సమస్యకు పరిష్కారం





**ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో విద్యుత్ సౌకర్యాల కల్పన**

**ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు మంజూరు.. గ్రామస్తుల కృతజ్ఞతలు**

**మేడిపల్లి గ్రామ సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ ముదిరాజ్**

మొయినాబాద్: అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలోని మొదటి వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తమ ఇబ్బందిని తన ఇబ్బందిగా భావించి వెంటనే స్పందించారని పేర్కొన్నారు. మేడిపల్లి గ్రామంలోని వీర హనుమాన్ టెంపుల్ సమీపంలో విద్యుత్ సౌకర్యాల మెరుగుదలకు మూడు ట్రాన్స్‌ఫార్మర్లు, మూడు బల్బులు, 20 విద్యుత్ స్తంభాలు, వైర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారని గ్రామస్తులు వెల్లడించారు. సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, డీఈతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్లు చేయించినట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మేడిపల్లి గ్రామ ప్రజల తరపున, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్, మొదటి వార్డు సభ్యురాలు పి. మమతా రమేష్, మూడో వార్డు సభ్యుడు కావలి నవీన్ కుమార్, ఆరో వార్డు సభ్యుడు కొత్తపల్లి బాలరాజ్, తొమ్మిదో వార్డు సభ్యుడు బట్టు శ్రీశైలం, ఏడో వార్డు సభ్యుడు చీమల మధుకర్ ,తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కానాజిగూడలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

తొలిరోజు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహణ



**అల్వాల్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** కానాజిగూడలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పది రోజుల పాటు అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారని ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు.శక్తి స్వరూపిణిగా, లోక రక్షకురాలిగా పూజలందుకునే అమ్మవారికి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజున అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చన, చండీ హోమం భక్తిపూర్వకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని, కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.శరన్నవరాత్రుల పర్వదినాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమివ్వనుండటంతో రానున్న రోజుల్లోనూ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొనే అవకాశం ఉందని ఆలయ వర్గాలు తెలిపాయి.

# ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**యాసంగి సాగుపై సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి**

**మొయినాబాద్, కేతిరెడ్డిపల్లి రైతు వేదికల్లో సోమవారం సమావేశం**



**మొయినాబాద్: అక్టోబర్ 11( ప్రజా జ్యోతి)** ల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో యాసంగి సీజన్‌లో రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతులతో ముఖాముఖి, సమీక్ష సమావేశం నిర్వహించనుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

మొయినాబాద్ మండలంలోని మొయినాబాద్, కేతిరెడ్డిపల్లి రైతు వేదికల్లో సోమవారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎల్నినో ప్రభావం, వర్షపాతం లోటు, వర్షాల అసమాన పంపిణీ, మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించనున్నారు.

**పంటల సాగుపై మార్గదర్శకత్వం**

వ్యవసాయ శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణుల సూచనలతో యాసంగి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి వనరుల సమర్థ వినియోగం, అనుకూలమైన పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ సాగు విధానాలు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకునేలా సూచనలు అందించనున్నారు.

**రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి**

ఈ కార్యక్రమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కౌన్సిలర్లు, రైతులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి అనురాధ కోరారు.

# ఏపీఎల్‌లో చేరో ఆర్చర్స్ ఘన విజయం



**హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో చేరో ఆర్చర్స్ 6-0తో కాకతీయ నైట్స్‌ను ఓడించింది. పీపుల్స్ ప్లాజాలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ అతాను దాస్, డెన్మార్క్‌కు చెందిన వరల్డ్ నంబర్ వన్ కాంపౌండ్ ఆర్చర్ మథియాస్ ఫుల్లర్టన్, కేసీ కాఫ్‌హోల్డ్ కీలకంగా రాణించారు. ఆరు బాణాలతో 59 పాయింట్లు సాధించిన ఫుల్లర్టన్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాకతీయ నైట్స్ తరఫున ఆస్ట్రియా కాంపౌండ్ స్టార్ నికో వీనర్ స్థానంలో బరిలోకి దిగిన శివశంకర్ ల్యాండ్కర్, వెన్నం జ్యోతి సురేఖ ఆకట్టుకున్నా జట్టును గెలిపించలేక పోయారు. తొలి సెట్‌లో 70కి 69 పాయింట్లు సాధించిన చేరో, రెండో సెట్‌లో అతాను దాస్ పర్ఫెక్ట్ ఎక్స్ రింగ్ పాయింట్‌తో 4-0 ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో సెట్‌లో అతాను దాస్, కేసీ కాఫ్‌హోల్డ్ ఒత్తిడిలోనూ 10 పాయింట్ల బాణాలు సంధించి విజయాన్ని ఖాయం చేశారు. నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో చేరో ఆర్చర్స్ ముందంజలో ఉండగా, కాకతీయ నైట్స్ రెండు విజయాలు, రెండు ఓటములు నమోదు చేసింది.

# జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్ కార్యాచరణ ప్రణాళిక




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** జర్నలిస్టులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమాజిగూడలో ఆదివారం నాడు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎస్. విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు హాజరయ్యారు. ఏడాది కాలంలో మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ స్థలం లీజు వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రెస్ క్లబ్ ఏజీఎం ఏకగ్రీవంగా తీర్మానించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని దీనికోసం అన్ని జర్నలిస్టు సంఘాలను, యూనియన్లను కలుపుకొని కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, వయోధిక పాత్రికేయులకు పెన్షన్లను ఇవ్వాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రెస్ క్లబ్ ఏజీఎం తీర్మానించింది. ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ.రాజేష్, అరుణ అత్తలూరి, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ , వర్ధెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ముత్యాల సత్తిబాబు, ఎం. రమాదేవి, రచన ముడుంబై, వనం.నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అమిత్ బట్టు, అశోక్ దయ్యాల, రాజేశ్వరి కల్యాణం, శంకర్ శిగ సర్వసభ సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, ఆర్ .శైలేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి సహా యూసుఫ్ బాబు తదితరులు హాజరయ్యారు. మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యుడి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణం అందజేయాలని ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

# బతుకమ్మ సంబరాలకు ఉప్పల శ్రీనివాస్ గుప్తకు విమలక్క ఆహ్వానం

తెలంగాణ సంస్కృతి పరిరక్షణలో ఉప్పల శ్రీనివాస్ గుప్త కృషి అభినందనీయం

బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక: విమలక్క



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రముఖ తెలంగాణ ఉద్యమకారిణి విమలక్క పిలుపునిచ్చారు. బతుకమ్మ సంబరాలకు హాజరుకావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తను ఆమె ఆహ్వానించారు.నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసానికి విచ్చేసిన విమలక్క ఆయనకు పట్టుచీరను అందజేసి బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాల వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త సేవలను విమలక్క అభినందించారు. ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను ఐకమత్యం, సంతోషం, సౌభ్రాతృత్వంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న,సాయి కిరణ్, శార్వరి, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో రైతులంతా పాల్గొనాలి

మండల వ్యవసాయ అధికారి రవినాద్

నేడు రైతు వేదికల వద్ద ఉ. 10:30 కు ప్రత్యక్ష ప్రసారం



**యాచారం, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ యాసంగి సీజన్లో రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రైతులతో అవగాహన ముఖాముఖి వీడియో కాల్ (ఫ్రెండ్స్) నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నేడు ఉదయం 10:30కు రైతు వేదికల వద్ద ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారులు పాల్గొనాలని కోరారు. మండలంలోని మేడిపల్లి, చౌదర్పల్లి, యాచారం రైతు వేదికల ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం, వర్షపాత లోటు, వర్షాల అసమాన పంపిణీ మరియు మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని, రైతులకు అవసరమైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# ఎల్‌నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**తలకొండపల్లి,అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని,ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు.హైదరాబాద్‌లోని తన స్వగృహంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ఓసీ పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.గతంలో యూనిట్ విద్యుత్తు రూ.7,రూ.8కు లభించేదని,ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యుత్తు కొరత తీవ్రంగా ఉందని,యూనిట్‌కు రూ.15 చెల్లించినా విద్యుత్తు లభించని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.భూగర్భ జలమట్టాలు పడిపోతున్న నేపథ్యంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.రైతులు తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని,ఎల్‌నినో తీవ్రత నేపథ్యంలో రెండో పంట వేసి ఇబ్బంది పడవద్దని సూచించారు.ఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉందని,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేల బృందం ఢిల్లీ వెళ్లి ప్రధాని,కేంద్ర మంత్రులను కలిసి పరిస్థితిని వివరిస్తామని తెలిపారు.తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ,రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని కోరతామని స్పష్టం చేశారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దానగాళ్ల యాదగిరి:



బోడుప్పల్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి ): బోడుప్పల్‌లోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను అందంగా అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి నవరాత్రుల సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న మహిళలకు అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దానగాళ్ల యాదగిరి చేతుల మీదుగా గాజులను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా దానగాళ్ల యాదగిరి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రాజీవ్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ అసోసియేషన్ సభ్యులు ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తూ తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే విజయదశమి వేడుకలను సైతం రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలనీవాసులందరూ పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తుక్కోజీ అమరేందర్, కోశాధికారి రాజగోపాల్ నాయుడు, ఏ. బిక్షపతి, ఈ. వెంకటేష్, జి. సంతోష్‌తో పాటు మహిళలు నూనె బాలమణి, ఉప్పలమ్మ, పల్లె మంగమ్మ, అమృత, ఇదుల రేణుక, చిప్పల రజిని, మమత, జయమ్మ, మంజుల, గాయత్రి, సల్మా, రమణ, భాగ్యలక్ష్మి, నీలిమ, పద్మ, శ్రీలత, మాధవి లత, సౌజన్య, ఉమాదేవి, దేవాలక్ష్మి, కళమ్మ, పద్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు శక్తి సాయి నగర్ డివిజన్ మల్లాపూర్ చాణిక్యపురి కాలనీలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రుల





శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకొని ప్రజలు ఉద్యోగులు అధికారులు చాణిక్యపురి కాలనీ వాసులు అమ్మవారి దయతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నాము టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్య బోయిన కృష్ణ యాదవ్ కుటుంబ సమేతంగా అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఎంబి శ్రీ దుర్గా మాధవి యాదవ్. ఏం గోపాల్ యాదవ్ ఎంబీ వినోదయాదవ్.. ఎంబి హేమలత యాదవ్. కాజా నాగమణి యాదవ్. ఏం సత్యనారాయణ పుష్పలత. జె అశోక్ బాబు వసంత యాదవ్. మారం మల్లికార్జున్ యాదవ్ ఉమా యాదవ్. రమేష్ యాదవ్ హేమలత యాదవ్. మంజుల యాదవ్. ప్రనిత యాదవ్. కల్పన యాదవ్. సతీష్ యాదవ్ మానస యాదవ్. శివ యాదవ్ మౌనిక యాదవ్. అజయ్ సంపూర్ణ యాదవ్. పునీత్ యాదవ్. ధనవి యాదవ్. రూల్ యాదవ్ కాజా సంధ్యారాణి యాదవ్.భార్గవ్ యాదవ్. వర్తిక యాదవ్. సునైనా యాదవ్ తదితరులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ పద్ధతులు తీసుకొని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు..

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఇమ్ముల్ నర్వ ప్రజలకు శుభాకాంక్షలు

ఇమ్ముల్ నర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్



**కొత్తూరు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రజలందరికీ ఇమ్ముల్ నర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జగజ్జనని శ్రీ దుర్గామాత దివ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబంలోనూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.దుర్గాదేవి కృపాకటాక్షాలతో ప్రజలందరూ నిత్యం సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె చెప్పారు.అమ్మవారి దివ్యానుగ్రహంతో సమాజంలో శాంతి,సామరస్యం సర్వతోముఖాభివృద్ధి కలగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలందరికీ ఈ నవరాత్రులు మహోజ్వలమైన శుభాలను అందించాలని కోరుకుంటూ,అందరికీ శుభప్రదమైన శరన్నవరాత్రి పర్వదిన శుభాకాంక్షలు ఆమె తెలియజేశారు.

# చేవెళ్లలో హుదా బాక్స్ క్రికెట్ ప్రారంభం

ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని వికారాబాద్ రోడ్డులో మొహమ్మద్ పాషా నూతనంగా ఏర్పాటు చేసిన హుదా బాక్స్ క్రికెట్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు బాక్స్ క్రికెట్ వంటి వేదికలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్థానిక క్రికెట్ క్రీడాకారులకు హుదా బాక్స్ క్రికెట్ మంచి వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మండల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు, క్రికెట్ క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే ముఖ్య లక్ష్యం

నీటి కొరత నివారణకు రెండు జెట్ పంపుల ఏర్పాటు



**చేవెళ్ల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చేవెళ్ల మున్సిపాలిటీ 11వ వార్డు ఇబ్రహీంపల్లి కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. వార్డులో నీటి కొరతను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెండు జెట్ పంపులను ఏర్పాటు చేయించారు. ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రజలంతా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి వృథాను అరికట్టి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా ఈదులపల్లి రాములు



**చేవెళ్ల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఈదులపల్లి రాములు నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ క్యారగరి శ్రీధర్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాండియా వేడుకల్లో మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ సందడి!

## స్నేహపురి కాలనీ లో కాలనీవాసులతో కలిసి లిదాండియా నృత్యం లిచేసిన పవన్ కుమార్

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** స్నేహపురి కాలనీలో దాండియా వేడుకలు అంగరంగ వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కొత్తపేట డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీమతి సుష్మ కళ్యాణి నిర్వహణలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కాలనీవాసులతో కలిసి దాండియా నృత్యం చేస్తూ సందడి చేశారు.

**కాలనీవాసులతో కలిసి నృత్యం**

సంప్రదాయబద్ధంగా నిర్వహించిన దాండియా వేడుకల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల దుస్తుల్లో మహిళలు, యువతీ యువకులు దాండియా కర్రలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ సైతం దాండియా కర్రలు చేతబట్టి కాలనీ సభ్యులతో కలిసి నృత్యం చేయడంతో కార్యక్రమంలో మరింత ఉత్సాహం నెలకొంది. ఆటపాటలు, నృత్యాలతో కాలనీ ప్రాంగణం సందడిగా మారింది.

**ఐక్యతకు సాంస్కృతిక వేడుకలు దోహదం**

ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కాలనీవాసుల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు పరస్పర స్నేహభావాన్ని, ఆత్మీయతను బలోపేతం చేస్తాయని తెలిపారు. ప్రజలంతా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక సంబంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్నేహపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి దశరథ్ రెడ్డి, కాలనీ ఇన్‌చార్జ్ రామచంద్ర రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా నాయకుడు ఊరెళ్లి రామకృష్ణ, బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకుడు తోట మహేందర్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# ఆశా వర్కర్ల హక్కుల కోసం గొంతెత్తితే అరెస్టులా?





**కొడంగల్‌లో నాయకుల అరెస్టుపై పరిగి బీఆర్ఎస్ నేతల ఖండన.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్**

**పరిగి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** ఆశా వర్కర్ల సమస్యలు, హక్కులపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకున్న నాయకులను కొడంగల్ పోలీసులు అరెస్టు చేయడాన్ని పరిగి బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషాను పోలీసులు అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ర్యాలీలు, ఆందోళనలు చేపట్టకుండా కేవలం సమావేశం నిర్వహించుకుంటున్న నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని విమర్శించారు.

ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషా మాట్లాడుతూ, తమను ఏ కారణంతో అరెస్టు చేశారో స్పష్టంగా తెలియజేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు. ఒక హాలులో శాంతియుతంగా సమావేశమై తమ సమస్యలు, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల గురించి చర్చించుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి తరఫున గొంతెత్తుతున్న వారిని అరెస్టు చేయడం సరికాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్ల వేతనాలను పెంచినట్లు పేర్కొన్నారు. అప్పట్లో సుమారు రూ.9 వేలుగా ఉన్న వేతనాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.18 వేలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరాశకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి హక్కుల కోసం మాట్లాడే నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆశా వర్కర్లు శాంతియుతంగా సమావేశం నిర్వహించుకుంటున్న సమయంలో పోలీసులు జోక్యం చేసుకుని అరెస్టు చేయడం సరికాదన్నారు. బస్టాండ్ సమీపంలో బస్సులు ఎక్కుతున్న సమయంలో ఆశా వర్కర్లను, ఇతర మహిళలను సైతం అరెస్టు చేసి తరలించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాల్సింది పోయి, వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అరెస్టయిన నాయకులకు సంఘీభావం తెలిపిన పరిగి బీఆర్ఎస్ నాయకులు పోలీసుల చర్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్. ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జాక్ రవికుమార్, మీదిగడ్డ శ్రీనివాస్, ఆంజనేయులు, శశాంక్‌రెడ్డి, నరేష్ యాదవ్, బీఆర్ఎస్ న్యాయ విభాగం నాయకుడు చైతన్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.శా వర్కర్ల హక్కుల సాధనకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గామాత ప్రతిష్ఠాపాన మహోత్సవం వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్**

**దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**దసరా ఉత్సవాలతో సంగెం కలాన్‌లో ఆధ్యాత్మిక సందడి**

**తాండూరు, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్ హాజరయ్యారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన భక్తులు దుర్గామాతను దర్శించుకునేందుకు ఆసక్తి చూపారు. అమ్మవారి ప్రతిష్ఠాపనతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ కుమార్ పాల్గొని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నిరంతరం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా జరుపుకునే దసరా పండుగ సందర్భంగా దుర్గామాతను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించింది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రార్థనలు చేస్తూ దర్శనం చేసుకున్నట్లు చెప్పారు. ఆదివారం రోజు దుర్గామాత ప్రతిష్టాపన పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు.



తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుపుకునే ఈ దసరా పర్వదినం చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీకగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని భక్తులందరూ అమ్మవారి ఆరాధనతో గ్రామ ప్రజలందరికీ ధైర్యాన్ని , ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సంగెం కలాన్ గ్రామంలో దుర్గామాత ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెపొచ్చు. గ్రామ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో వర్ధిల్లాలని గ్రామ సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా దశాబ్ది ఉత్సవంను విజయవంతం చేయాలి

మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వెల్లడి

**ధారూర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కొత్తగా ఏర్పాటై పది యేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటు, జిల్లాల అభివృద్ధి, ప్రజలకు అందించిన సేవలను స్మరించుకుంటూ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ అభిమానులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ఏర్పాటు హర్షణీయం - అభివృద్ధి ఆక్షేపణీయం!

వికారాబాద్‌కు పదేళ్లయినా తప్పని వెనుకబాటు

విడిఢిఎఫ్ చైర్మన్ శ్రీనివాస్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** జిల్లా ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగకపోవడం ఆక్షేపణీయమని విడిఢిఎఫ్ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంగా వికారాబాద్ అభివృద్ధి చెందాల్సి ఉండగా, కొడంగల్ కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయని, దీంతో వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా సాధన కోసం 2010లో జిల్లా ఫోరం ఏర్పాటు చేసి, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఉద్యమాన్ని ఉధృతం చేశామని తెలిపారు. ఎన్నో అడ్డంకులను అధిగమించి 2016 అక్టోబర్ 11న వికారాబాద్ జిల్లాను సాధించుకున్నామని గుర్తుచేశారు. అయితే, భౌగోళికంగా అనుకూలంగా లేని రీతిలో జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, ఆశించిన అభివృద్ధి కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కలెక్టరేట్, ప్రభుత్వ వైద్య కళాశాల మినహా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు పెద్దగా కనిపించడం లేదన్నారు. జిల్లా ఏర్పాటుతోనే బాధ్యత ముగియదని భావించి, అభివృద్ధి లక్ష్యంగా వికారాబాద్ జిల్లా ఫోరాన్ని విడిఢిఎఫ్‌గా మార్చామని తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులు వికారాబాద్ వెనుకబాటుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, అన్ని నియోజకవర్గాలకు సమాన ప్రాధాన్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు మరోసారి సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా

ప్రాజెక్ట్ లో పర్యాటకుల సందడి





**ధారూర్, అక్టోబర్ 11( ప్రజా జ్యోతి):** దసరా సెలవుల సందర్భంగా కోట్ పల్లి ప్రాజెక్ట్ కు పర్యాటకులు పోటెత్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ బడులకు దసరా సెలవులు ప్రకటించగా వికారాబాద్ జిల్లా, ఇతర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా చిన్నారులు, పెద్దలు, యువకులు పెద్దఎత్తున ప్రాజెక్టు కు చేరుకొని ఉత్సాహంగా బోటింగ్ చేశారు. నీటిలో ఫెల్ఫీ లు దిగుతూ ఎంజాయ్ చేశారు. వందల సంఖ్యలో పర్యాటకులు రాకతో ప్రాజెక్ట్ ప్రాంగణం ఓ జాతర వాతావరణంలా నెలకొంది. సమీప అటవీ ప్రాంతంలో వన భోజనాలు చేసి తిరుగు ప్రయాణమయ్యారు.

## 16వ వార్డులో నవరాత్రి ఉత్సవాలు.. అమ్మవారికి ప్రత్యేక పూజలు

మొదటి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్



**పరిగి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ పాల్గొని తొలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, కోఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దోమ శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ యాదయ్య, ప్రకాష్, రమేష్, యాదయ్య, వంశీ, నిఖిల తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com